# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - II
# డిసెంబర్ - 2012 - మోడల్ పేపర్

సమయం : 2½ గం॥

విద్యార్థి పేరు : ......................  విషయం : సాంఘికశాస్త్రం

రోల్ నెంబర్ : .......................  తరగతి : 8వ తరగతి

| విద్యాప్రమాణం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | సబ్జెక్టు గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | |

(**విద్యాప్రమాణాలు :** I. భావనల అవగాహన II. ఇచ్చిన అంశాన్ని చదవడం, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం III. సమాచార నైపుణ్యాలు IV. సమకాలీన సాంఘిక అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించడం. V. మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన. VI. ప్రశంస మరియు సున్నితత్వం)

**సూచన :** అన్ని ప్రశ్నలకు సమాధానాలను రాయండి.

---

I. 1. భూభ్రమణం, భూపరిభ్రమణం వలన కలుగు ఫలితాలేవి?

2. 1857 తిరుగుబాటుకు కారణాలను వివరించండి?

3. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మరియు పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల మధ్య గల బేధాలను తెలపండి?

4. భారతదేశ ప్రజలలో నూతన వర్గాలు ఏర్పడడానికి దారితీసిన పరిస్థితులను వివరించండి.

5. ఖాళీలను పూరించండి.

ఎ) మనదేశంలో మత స్వాతంత్ర్యం .................................................. హక్కు

బి) మనదేశంలో సామ్యవాదాన్ని ...................... పద్ధతిలో అమలు చేస్తున్నారు.

సి) పౌరుడు ఓటు వేసే హక్కు ........................ రకం హక్కు.

డి) విద్యార్థులకు బస్సు పాస్ సౌకర్యం కల్పించడం రాజ్యం యొక్క .......................................................................................... కర్తవ్యాలలో ఒకటి.

II. కింది అంశాన్ని చదవండి. ప్రశ్నకు జవాబు రాయండి.

"భారతదేశం వివిధ మతాలకు పుట్టినిల్లు. హిందూమతం, బౌద్ధమతం, జైనమతం, సిక్కుమతం, భారతదేశంలోనే ఉద్భవించాయి. ఈ దేశంలో హిందువులు అధిక సంఖ్యాకులు, మిగిలిన మతాలకు చెందిన వారు 20 శాతం కంటే తక్కువే. సామాజిక జీవనంలో మతం కూడా జీవన విధానాన్ని మలచడంలో ప్రధానపాత్ర వహిస్తుంది. వివిధ మతాలకు చెందిన ప్రజలున్న భారతదేశంలో ఏ మతాన్నైనా అనుసరించడానికి, దానిని అభివృద్ధి పరచుకోవడానికి అవకాశం కల్పించబడింది. కాబట్టి మనదేశం లౌకికతత్వానికి కట్టుబడి ఉండాలని భారత రాజ్యాంగం స్పష్టంగా సూచించింది. మతం వ్యక్తి ప్రవర్తనకు సంబంధించిన ఒక అవసరం. ఈ అవసరం వ్యక్తి నమ్మకాలపై ఆధారపడి ఉంటుంది. కాని లౌకికతత్వం మాత్రం వివిధ మతాలున్న సమాజంలోని జీవన విధానంలో ఒక అత్యవసరమైన అంశం. "లౌకిక" అంటే మతంతో సంబంధం లేనిది అని అర్థం. లౌకికతత్వం అంటే మతంతో ప్రమేయంలేని చింతన లేక తత్వం అని అర్థం.

లౌకికతత్వాన్ని అనుసరించే రాజ్యం ప్రజల మత సంబంధమైన విషయాలలో జోక్యం కల్పించుకోదు. అలాగని ఈ రాజ్యం మతానికి వ్యతిరేకికాదు. మత విహీనమైనది కూడా కాదు. మత సంబంధమైన విషయాలలో తటస్థంగా ఉంటుంది. భారతదేశం ఒక లౌకికరాజ్యం.

మానవుడు తోటి మానవులతోను, ఇతర ప్రాణులతోను శాంతియుతంగా జీవించడానికి మతం తోడ్పడుతుందని సాధారణంగా ఆస్తికులు నమ్ముతారు.

తోటి ప్రాణులను ఆదరంతోను, ప్రేమతోను చూడాలనేది అన్ని మతాల వారిలోను ఏదో ఒక రూపంలో వ్యక్తమౌతుంది.

మత సంబంధమైన చింతన నేటికాలంలోనూ పాశ్చాత్యదేశాలలో కంటే భారతదేశంలో ఎక్కువ. అందుకే వివిధ మతాల వారున్న భారతదేశంలాంటి దేశాలలో లౌకికతత్వం చాలా అవసరం.

6. "లౌకికతత్వం ఒక జీవన విధానం" - వ్యాఖ్యానించండి.

III. 7. "అర్థశాస్త్ర మౌలిక భావనలు" యూనిట్‌కు సంబంధించి మీరు నిర్వహించిన కింది కృత్యమును బట్టి మీకు తగిన గ్రేడు ఇవ్వబడుతుంది.

**కృత్యం :** మీ గ్రామం / నగరంలో బియ్యం టోకు ధరను తెలుసుకోండి. చిల్లర దుకాణంలో కిలో ఒక్కింటికి ధర ఎంతో తెలుసుకొని పోల్చి చూడండి. ఎంత బేధం ఉంది? ఎందువలన? వివరించండి.

8. క్రింది పట్టికను పరిశీలించి దిగువ నివ్వబడిన ప్రశ్నలకు జవాబులివ్వండి.

| క్ర.సం. | నది | జన్మస్థలము | ఆనకట్ట పేరు / కట్టబడిన ప్రాంతము |
|---|---|---|---|
| 1 | గోదావరి | మహారాష్ట్రలో పశ్చిమ కనుమలలో నాసిక్ వద్ద గలత్రయంబక్ | ధవళేశ్వరం |
| 2 | కృష్ణా | మహారాష్ట్రలో పశ్చిమ కనుమలలో మహాబలేశ్వరం వద్ద | నాగార్జునసాగర్, శ్రీశైలం |
| 3 | తుంగభద్ర | కర్నాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమలలో వరాహ పర్వతాలు | హో స్పేట్ |
| 4 | పెన్నానది | కర్నాటక రాష్ట్రంలోని నంది దుర్గ కొండలు | నెల్లూరు |
| 5 | మంజీర | మహారాష్ట్రలోని బాలాఘాట్ పర్వతాలు | నిజాంసాగర్ |

ఎ) మహారాష్ట్రలో పుట్టిన నదులేవి?

బి) నాగార్జునసాగర్ ఆనకట్ట ఏ నదిపై నిర్మించారు?

సి) పెన్నానది జన్మించిన ప్రదేశమేది?

డి) మంజీరానదిపై నిర్మించబడిన ప్రాజెక్టు పేరేది?

IV.9. వరదల వలన కలిగే నష్టాలేవి? నష్ట నివారణకు చేపట్టవలసిన చర్యలను తెలపండి?

10. సామాజిక అడవుల పెంపకాన్ని ప్రభుత్వం ఎందుకు చేపట్టింది?

11. పౌరులు తమ విధులను పాటించకపోతే ఏమవుతుంది? వివరించండి?

V.12. క్రింది పటాన్ని పరిశీలించి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులను ఇవ్వండి.




**1805 బ్రిటిష్ ప్రాంతాలు**

ఎ) బ్రిటిష్ భూభాగంలోని ఏదైనా ఒక ప్రాంతం పేరును తెలపండి?

బి) మరాఠా భూభాగంలో గల ఏదైనా ఒక ప్రాంతం పేరును తెలపండి?

సి)1805 నాటికి పూనే, సూరత్‌లు ఎవరి ఆధీనంలో ఉన్నాయి?

డి) 1805లో భారతదేశంలో తూర్పు కోస్తా ప్రాంతం ఎవరి ఆధీనంలో ఉంది?

13. ఆంధ్రప్రదేశ్ రాజకీయ పటంలో క్రింది వానిని గుర్తించండి.

ఎ). హైదరాబాద్ బి). మీ జిల్లా కేంద్రం సి) పులికాట్ సరస్సు

డి). గోదావరి నది



VI.14. అంటార్కిటికా ఖండమునకు గల విశిష్టతలను తెలపండి?